నాగదేవత ఆలయంలో మంత్రి 'పొన్నం' పూజలు

హుస్నాబాద్‌లోని నాగదేవత ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి పొన్నం

హుస్నాబాద్, ఆగస్టు 9: హుస్నాబాద్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని నాగదేవత ఆలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. నాగదేవతకు దీపం వెలిగించి, టెంకాయలు కొట్టి, పుట్టలో పాలు పోశారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు నాగదేవత కృపతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మంత్రి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించిన మంత్రి

స్టీల్‌ప్లాంట్‌ను సందర్శిస్తున్న పొన్నం

కోహెడ, ఆగస్టు 9: ప్రభుత్వ పథకాలను వినియోగించికొని లబ్ధిపొందాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతక ముందు యూబీఐ బ్యాంక్‌శాఖవారు ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించారు. అనంతరం రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్‌కట్ చేశారు. బస్వాపూర్‌లో 12గంటలకు రైతువేదికలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. డీపీవో దేవకీదేవి,తహసీల్దార్ సురేఖ, ఎంపీడీవో క్రిష్టయ్య, ఇన్‌చార్జి ఎంపీవో శోభ, నాయకులు ధర్మయ్య, బస్వారాజు శంకర్, శెట్టి సుధాకర్, కర్ణకంటి మంజులరెడ్డి, బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసి లక్ష్యాన్ని చేరుకోవాలి

విద్యార్థినులతో కలిసి స్వచ్ఛదనం-పచ్ఛదనంలో పాల్గొన్న కలెక్టర్ మనుచౌదరి

వర్గల్,ఆగస్టు 9: విద్యార్థులు చదువుకునే దశలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని లక్ష్య సాధనదిశగా అంకితభావంతో పనిచేస్తూ ముందుకుసాగాలని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. శుక్రవారం వర్గల్ మండలంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల బాలికల కళాశాలల్లో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ బాల్‌రాజ్, జిల్లాసమన్వయ అధికారి ప్రభాకర్, మండల ప్రత్యేక అధికారిణి కవిత, ప్రిన్సిపాల్ భాస్కర్‌రావు, వైస్‌ప్రిన్సిపాల్ గోవిందారావు, అధ్యాపకురాలు రాధ, ఉమామహేశ్వరి, ఉషా, నికిత పాల్గొన్నారు.

11,12 న త్రీఫేజ్ కరెంటు నిలిపివేత

సబ్ డివిజన్ పరిధిలో సింగిల్ ఫేజ్ సరఫరా

చేర్యాల, ఆగస్టు 9 : మండలంలోని ముస్త్యాల గ్రామ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నూతనంగా 50 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున ఈ నెల 11,12 తేదీల్లో ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకు త్రీఫేజ్ కరెంటు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీ రత్నాచారి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముస్త్యాల 132 కేవీఎస్ఎస్‌లో ఇప్పు టి రెండు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయని రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నూతన పీటీఆర్ ఏర్పా టు చేస్తున్న క్రమంలో చేర్యా లటౌన్, చేర్యాల మండలం, మద్దూరు, కొమురవెల్లి, ధూళిమిట్ట మండలాల్లోని అన్ని గ్రామాల్లో త్రీఫేజ్ కరెంటు సరఫరా రెండు రోజుల పాటు ఉండదని, అదేస్థానంలో సింగిల్ ఫేజ్ కరెంటు ఉంటుందని తెలిపారు. రెండు రోజుల పాటు సాయం త్రం 6 నుంచి ఉదయం 6 వరకు త్రీఫేజ్ కరెంటు సరఫరా చేస్తామని వెల్లడించారు. వినియోగదారులకు నాణ్యమైన కరెంటు ఇచ్చేందుకు చేపడుతున్న పనుల వల్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

ప్రజ్ఞాపూర్ రాణే కంపెనీలో విరాళాలు సేకరిస్తున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య

గజ్వేల్, ఆగస్టు 9 : కేరళలోని వాయినాడు ఘటనను కేంద్ర ప్రభుత్వం వెంటనే జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య అన్నారు. శుక్రవారం ప్రజ్ఞాపూర్ రాణే కంపెనీలో వాయినాడ్ ఘటనకు విరాళాలు సేకరించారు. కార్మికులు వేణుగోపాల్, స్వామి, చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్, రంగారెడ్డి, మల్లయ్య, రాజగోపాల్, వెంకట్రావ్ పాల్గొన్నారు.

టిప్పర్‌కు విద్యుత్ షాక్.. తప్పిన ప్రమాదం

నిలిచిపోయిన విద్యుత్ సరఫరా

చేర్యాలలో టిప్పర్ ఢీకొట్టడంతో వంగిపోయిన విద్యుత్ స్తంభం

చేర్యాల, ఆగస్టు 9 : మండలంలోని ఆకునూరులోని ధర్మగడ్డ ప్రాంతం శుక్రవారం మట్టి లోడ్‌తో వస్తున్న టిప్పర్‌కు రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ వైర్లు తగలడంతో కరెంటు షాక్ కొట్టింది. ఈ ఘటనలో టిప్పర్‌లో ఉన్న డ్రైవర్‌కు కరెంట్ షాక్ తగలడంతో సబ్‌స్టేషన్‌లో ఒక్కసారిగా కరెంటు సరఫరా నిలిచిపోయింది. దీంతో డ్రైవర్ ప్రమాదం తప్పింది. చేర్యాల పట్టణంలోని బాలాజీ సినిమా థియేటర్ సమీపంలో రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని టిప్పర్ ఢీకొట్టింది. దీంతో కరెంటు సరఫరా అయ్యే స్తంభం వంగిపోవడంతో గమనించిన స్థానికులు విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. పలు కాలనీలకు కరెంటు సరఫరా నిలిచిపోయింది. ఇటీవల పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో టిప్పర్లు ద్వారా మట్టి, ఇసుక తదితర వాటిని రవాణ చేస్తున్నారు.

గౌరవెల్లి ప్రాజెక్ట్ కట్టపై సీసీ కెమెరాల అపహరణ

గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు

అక్కన్నపేట, ఆగస్టు 9 : మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్ట్ కట్టపై ఎన్‌జీటీ ఉత్తర్వుల జీఆర్ఎంబీ ఏర్పాటు చేసిన నాలుగు సీసీ కెమెరాలు అపహరణకు గురైనట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు గురువారం సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చారు. గతంలో ప్రాజెక్ట్ పనులపై ఎన్‌జీటీలో కేసు నేపథ్యంలో అధికారులు పనుల నిలుపుదలను తెలుసుకునేందుకు గౌరవెల్లి నుంచి బంజారాహిల్స్ కాలనీ సైడ్ ఉన్న కుడి కాల్వ తూమ్ వద్ద, సేవానాయక్ తండా ఎదురుగా కట్ట మీదుగా దృశ్యాలు కనిపించేలా ఏర్పాటు చేసి 4 కెమెరాలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారన్నారు.

హుస్నాబాద్, ఆగస్టు 9: హుస్నాబాద్ ప్రాంతానికి లక్షల ఎకరాలకు సాగునీరందించే గౌరవెల్లి రిజర్వాయర్ కాల్వల నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం రాత్రి పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. ఎస్ఆర్ఎస్పీ-ఐఎఫ్ఎఫ్ఎసీ పాకేజీ నంబర్ -7కింద జరుగుతున్న గౌరవెల్లి రిజర్వాయర్ యొక్క బ్యాలెన్స్ పనుల సవరించి రూ.431.30కోట్ల నిధులను విడుదల చేసింది. మిగులు పనుల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ లభించినందున ఇక ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరుగుతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

మిరుదొడ్డి శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు

కొమురవెల్లిలో పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న ఆలయ ప్రధానార్చకుడు మల్లికార్జున్ తదితరులు

హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్‌లో నాగులమ్మ వద్ద పూజలు చేసేందుకు బారులు తీరిన మహిళలు

సిద్దిపేట అర్బన్ : గాడిచర్లపల్లి వద్ద గల నాగదేవతాలయంలోని నాగప్రతిమలకు పాలు పోస్తున్న భక్తులు

ఘనంగా నాగుల పంచమి

నాగుల పంచమిని పురస్కరించుకుని జిల్లాలోని పలు దేవాలయాల్లో శుక్రవారం మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక నాగులమ్మదేవాలయం, ఎల్లమ్మదేవాలయం, శివాలయంతోపాటు పలు పాముల పుట్టల వద్ద ఉదయం నుంచే మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పుట్టలో పాలు పోశారు. ఎల్లప్పుడు కాపాడాలంటూ నాగదేవతను వేడుకున్నారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, ఆగస్టు 9

గజ్వేల్‌లోని కృష్ణాలాయంలో పూజలు చేస్తున్న మహిళలు

దుబ్బాకలో పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనితారెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి): మల్లికార్జున స్వామి క్షేత్రంలో పూజలు చేస్తున్న మహిళలు

గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు

కొండపోచమ్మప్రాజెక్టులో గోదావరి జలాలకు పూజలు చేస్తున్న ప్రతాప్‌రెడ్డి

మర్కూక్,ఆగస్టు 9 : కేసీఆర్ వల్లనే జిల్లాలో రిజర్వాయర్లు నిర్మించుకున్నామని, బీఆర్ఎస్ ఉద్యమాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేస్తున్నారని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండపోచమ్మ ప్రాజెక్టులోని గోదావరి జలాలకు పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ప్రాజెక్టులు నిర్మించి సకాలంలో రైతులకు నీళ్లించిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

10 శాతం రాయితీ..ఆర్టీసీ ప్రత్యేక ఆఫర్

హుస్నాబాద్, ఆగస్టు 9: శ్రావణ మాసం సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించిందని హుస్నాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట్‌స్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మాసంలో వివాహాది శుభకార్యాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు బుక్ చేసుకుంటే సాధారణ ధరకంటే 10 శాతం రాయితీ ఇస్తున్నామని, గతంలో లాగానే ఎలాంటి డిపాజిట్ చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. శుభకార్యాలకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని, గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంతో పాటు స్వల్ప ధరలకే వస్తున్న ఆర్టీసీ బస్సులను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

వర్గల్ సరస్వతీ ఆలయంలో శ్రావణమాస పూజలు

చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న భక్తులు

వర్గల్, ఆగస్టు 9 : వర్గల్ విద్యాధరిణి సరస్వతీమాత శ్రావణమాస తొలి శుక్రవారం కావడంతో ఆయా ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మూడు వందలకు పైగా అక్షరాభ్యాసాలు జరిగినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అనంతరం అన్నప్రాసనలో పాల్గొన్నారు.

పది నాణెములు తీసుకుంటాం..

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 9 : పది రూపాయల నాణెములు మార్కెట్‌లో చెల్లవన్న అపోహ ప్రజల్లో బలంగా పాతుకుపోయిన విషయం తెలిసిందే. అయితే సిద్దిపేట పట్టణంలోని రైతుబజార్ వద్ద ఉన్న శ్రీకృష్ణ కిరాణం నిర్వాహకులు ఓ అడుగు ముందుకేసి తాము 10 రూపాయల నాణెములు తీసుకుంటామని తెలిపారు. ఎవరి వద్ద పది రూపాయల నాణెములు ఉన్నా.. తమ కిరాణంలో తీసుకుంటామని ప్రజలెవరూ అపోహ చెందవద్దని తెలిపారు. అన్ని రకాల షాపుల్లో పది రూపాయల నాణెములు వద్దని చెబుతున్నా ఈతరుణంలో తాము తీసుకుంటామనడం మంచి విషయమని,అందరూ వ్యా పారులు రూ. పది నాణెములను తీసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కేంద్రప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

పాత బస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

సిద్దిపేట, ఆగస్టు 9 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాటం చేద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి అన్నారు. క్విట్‌ఇండియా ఉద్యమ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో సింగరేణు 61 బొగ్గ బ్లాక్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు శశిధర్,యాదవరెడ్డి, తిరుపతిరెడ్డి, కనకరాజు, కనకచారి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

సీఐటీయూ నిరసన

నారాయణరావుపేట, ఆగస్టు 9 : క్విట్ ఇండియా పోరాట స్ఫూర్తితో బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలను క్విట్ చేస్తూ శుక్రవారం దేశ వ్యాప్త నిరసనలో భాగంగా నారాయణరావుపేటలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తునికి మహేశ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని, కార్మిక, రైతు, ప్రజావ్యతిరేకమైందని విమర్శించారు. నాయకులు శ్రీకాంత్, గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

ఎస్జీటీల సమస్యలు పరిష్కరించాలి

గజ్వేల్, ఆగస్టు 9: ప్రభుత్వం ఎస్జీటీ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వివిధ సంఘాలకు చెందిన ఉపాధ్యాయులు తమ సభ్యత్వాలకు రాజీనామా చేసి సుమారు వంద మంది ఎస్జీటీ యూనియన్ సభ్యత్వాలను తీసుకున్నారు. గజ్వేల్, వర్గల్, జగదేవ్‌పూర్, ములుగు, మర్కూక్, రాయపోల్ మండలాలకు చెందిన ఎస్జీటీ ఉపాధ్యాయులు ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్జీటీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి మాట్లాడారు. ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వేణు, ప్రభాకర్, అశోక్, నరేశ్, మల్లికార్జున్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు.

'డబుల్' మిగులు పనులను వెంటనే పూర్తి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జున్‌రెడ్డి

హుస్నాబాద్, ఆగస్టు 9: హుస్నాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మిగులు పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని నిరుపేదల కోసం 264 ఇండ్ల నిర్మాణం చేపట్టి లబ్ధిదారులకు కేటాయించారని, ఇందులో 96ఇండ్ల పనులు అసంపూర్తిగా మిగిలాయన్నారు. కుట్రతోనే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, నాయకులు బొజ్జ హరీశ్, గద్దల రమేశ్, సునీత, లక్ష్మణ్, బత్తుల జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగించుకోవాలి

సిద్దిపేట టౌన్, ఆగస్టు 9 : సిద్దిపేట జిల్లా బీసీ విద్యావంతులైన నిరుద్యోగ యువత నుంచి నవంబర్ 30 వరకు నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ స్కిల్ డెవెలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రోగ్రాం హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ హైదరాబాద్ ద్వారా వంద మంది అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కృష్ణదయా సాగర్ శుక్రవారం తెలిపారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్, ఒకేషనల్ కోర్సుల్లో అర్హత సాధించిన యువతకు రీఫ్రిజిరేటర్, వాషింగ్ మెషన్, డిష్‌వాషర్, ఎయిర్ కండిషనర్ ఇన్‌స్టాలేషన్,గ్యాస్ చార్జింగ్ వాటితో పాటుగా ఫ్యూరీఫైర్ విభాగాల్లో శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు నెలకు రూ. 4 వేలు చొప్పున మూడు నెలల పాటు ఉపకారవేతనం అందిస్తారనా చెప్పారు.18 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్సున్న అభ్యర్థులు ఈ నెల 9 నుంచి 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.వివరాలకు 040-24071178 సంప్రదించాలన్నారు.

అంబార్‌పేటలోని 10 ఇండ్లల్లో చోరీ

వర్గల్, ఆగస్టు 9 : మండలంలోని అంబార్‌పేటలో గురువారం రాత్రి పది ఇండ్లల్లో దొంగతనం జరిగింది. ఇండ్లకు తాళం వేసిన ఇండ్లే లక్ష్యంగా దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామానికి చెందిన మన్నె స్వామి ఇంటిలో 2 తులాల బంగారం, 40 తులాల వెండి, 20 వేల నగదు, మన్నె రమేశ్ ఇంటిలో 50 తులాల వెండి, 40 వేల నగదు,కొడపర్తి ప్రకాశ్, ఇంద్రసేనారెడ్డి, కుమార్ గార్ల ఇండ్లల్లో కలిపి తులం బంగారం, 30 తులాల వెండి, పదివేల నగదు దొంగిలించారు. మరో ఐదు పాత ఇండ్లల్లో కూడాచోరీ జరిగినట్లు వారి ఇండ్లల్లో ఎలాంటి సొత్తు పోలేదని పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో పాటు మరికొందరు ఈ దొంగతనంలో పాల్గొని ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. సీసీ పుటేజీల ఆధారంగా త్వరలోనే కేసును చేధిస్తామని వెల్లడించారు.

సమయపాలన పాటించని వైద్యులపై చర్యలు తీసుకోవాలి

హుస్నాబాద్, ఆగస్టు 9 : హుస్నాబాద్‌లోని సామాజిక ఆరోగ్యకేంద్రంలో సమయపాలన పాటించకుండా విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన దవాఖానను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ ఉదయం 11.30 గంటలు దాటుతున్న వైద్యులు మాత్రం జాడలేరన్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి వైద్యులు, వైద్య సిబ్బంది పనితీరుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విచారణ ప్రారంభించిన అధికారులు

చేర్యాల, ఆగస్టు 9 : మండలంలోని ముస్త్యాలలో పలువురు వ్యక్తులు పట్టుకున్న బియ్యం లోడ్‌పై పౌరసరఫరాల అధికారులు శుక్రవారం విచారణ ప్రారంభించారు. సివిల్ సప్లై డీటీ లావణ్య తన సిబ్బందితో కలిసి లారీలో ఉన్న బియ్యం షాంపిల్ సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. కాగా రాంపూర్‌కు చెందిన శ్రీనిధి ఇండస్ట్రీస్ పేరిట చేర్యాలకు చెందిన రేణుక పారాబాయిల్డ్ నిర్వాహకులు బియ్యాన్ని పంపిస్తున్నారనే ఆరోపణల వెల్లువెత్తడంతో పౌరసరఫరాల అధికారులు విచారణ ప్రారంభించారు. పరీక్షల అనంతరం రేషన్ బియ్యమా లేక మిల్లులో మరఆడించిన బియ్యమా అనే అంశాన్ని అధికారులు తెల్చే పనిలో పడ్డారు.

పోలీసులమని నమ్మించి.. అభరణాలతో ఉండాయించిన దుండగులు

సిద్దిపేట టౌన్,ఆగస్టు 9 : పోలీసులమని వృద్ధుడిని నమ్మించి బంగారు అభరణలతో ఉండాయించిన సంఘటన సిద్దిపేట టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఇల్లెందుల యాదగిరి కొంత కాలంగా స్థానిక వైశ్యభవన్ వద్ద వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం సుభాష్ రోడ్‌లో ఓ హోటల్ చాయి తాగి తిరిగి తన బైక్‌పై దుకాణానికి వెళ్లుతున్నాడు. స్థానిక నెహ్రూ పార్క్ వద్దకు రాగానే ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు యాదగిరిని ఆపి మేము స్పెషల్ పార్టీ పోలీసులమని నమ్మబలికారు. అంతలోనే ఆముఠాకు చెందిన మరో వ్యక్తి అక్కడికి చేరుకున్నాడు. బంగారు నగలు ధరించి బయట తిరిగితే పోలీసులు జరిమానాలను విధిస్తున్నారన్నారు. దీంతో దుండగుడు తన ఒంటిపై ఉన్న బంగారు గొలుసును వారికి ఇవ్వాగా తిరిగి అతనికే బంగారు గొలుసును కాగితంలో పెట్టి అతడికి ఇచ్చినట్టుగా నటించారు. ఇది నిజమని నమ్మిన యాదగిరి సైతం తన ఇంటిపై ఉన్న మూడు తులాల బంగారు గొలుసు, ఉంగరం తీసి వారికి ఇచ్చాడు. జాగ్రత్తగా జేబులో పెట్టుకోవాలని యాదగిని మాటల్లో పెట్టిన దుండగులు నగలు దాచిన పేపర్ కాకుండా ముందుగా అనుకున్నట్లుగా అతడికి గులకరాళ్లున్న ఉన్న కాగితాన్ని ఇచ్చారు. కొంత దూరం వెళ్లి తర్వాత యాదగిరి దుండగులు ఇచ్చిన కాగితాన్ని చూసుకోగా, అందులో బంగారు అభరణాలకు బదులుగా గులకరాళ్లు కనిపించాయి. దీంతో తను మోసపోయానని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని త్వరలో పట్టుకుంటామని సీఐ ఉపేందర్ వివరించారు.

పాలమాకుల ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరం

నంగునూరు, ఆగస్టు 9 : మండల పరిధిలోని పాలమాకుల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్ల బృందం 80 విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమయ్యే మందులు, టూత్ పేస్ట్‌లను అందజేశారు.

దుబ్బాకలో భూకబ్జాలను అరికట్టాలి

దుబ్బాక,ఆగస్టు 9 : దుబ్బాక పట్టణంలోని షాదీఖాన సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు. దుబ్బాకలో ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే గాక, అందులో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు పరిరక్షణకు సీపీఎం పోరాడుతుందన్నారు.

కేజీకేఎస్ మండల కమిటీ ఎన్నిక

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 9 : కల్లు గీతకార్మిక సంఘం(కేజీకేఎస్)మద్దూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శుక్రవారం కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా బొమ్మగాని శివయ్య, బండి బాలయ్య, కూరెళ్ల బాలయ్య, అధ్యక్షుడిగా పోతుగంటి లింగం, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి జనార్దన్, గుండెగోని మల్లేశం, వగలబోయిన రాజు, మండల ప్రధాన కార్యదర్శిగా బండి నర్సింహులు గౌడ్, కోశాధికారిగా కూరెళ్ల శంకరయ్య గౌడ్, సహాయ కార్యదర్శులుగా భూర్గు రాజు, నాగిళ్ల పరమేశ్, తాళ్లపల్లి శ్రీధర్, కార్యవర్గ సభ్యులుగా బొంగోని భిక్షపతి, బొడిగం బాబు, గుండెగోని మల్లయ్య, కూరెళ్ల వెంకటయ్య, నాగిళ్ల శ్రీనివాస్, కూరెళ్ల రవి, గుండెగోని రామస్వామి, సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా బండి గణేశ్, కో-కన్వీనర్‌గా తాళ్లపల్లి వీరేందర్, నాగిళ్ల పరమేశ్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

'మల్లన్న' ఆలయంలో వేలం పాట

చేర్యాల, ఆగస్టు 9 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయంలో శుక్రవారం శ్రీ రేణుకాఎల్లమ్మ ఆలయం వద్ద కొబ్బరి కాయలు విక్రయించుకునే హక్కులు, భక్తులు స్వామి వారికి మొక్కుల రూపంలో సమర్పించుకునే హక్కులకు ఆలయ ఈవో ఏ. బాలాజీ ఆధ్వర్యంలో వేలం పాటలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ రేణుకాఎల్లమ్మ ఆలయం వద్ద రూ. 12.50 లక్షలకు పాటను పాడి రవీందర్ హక్కులను దక్కించుకున్నారు. తలనీలా